# మరణించిన మనుష్య

తెల్లవారుఝామున అయిదు గంటలయింది. డిసెంబరు నెల చలి సరాలను జివ్వుమనిపిస్తూంది. దారీదాలని గుడ్డలతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ఫుట్‌పాత్‌లపై పడుకొన్న జనం సూర్యోదయం ఎప్పుడవుతుందా అని ఎదురుచూస్తున్నారు.

"ఎవుడి మొగం సూశానోగాని ఈ ఏల అద్దె డబ్బులుగూడ గిట్టలే దింతరకు..." గొణుక్కుంటూ లేచి వెళిగించాడు సరసింహులు రిక్షావైపు చూస్తూ.

"ఏంటిరా, గొణుగుతుండావ్?" కబురాపి సరసింహులు వైపు తిరిగాడు మల్లయ్య.

"ఏంటనో! మద్దెన మీ గోల. అట సూడండి." అదిలించాడు హుసుసంతు, పులిజూదం జోరులో మహానరడాగా.

హోటళ్ళు ఒకదాని తరవాత ఒకటి తెరుచుకొంటున్నాయి. ఒళ్ళంతా దుప్పటీ కప్పుకుని పనివాళ్ళను అదిలించి లేపుతున్నాడు ప్రొప్రయిటరు. రేడియోలో ఏదో అరవపాట బిగ్గరగా వినిపిస్తున్నది.

తెల్లగా, దట్టంగా అలుముకున్న మంచుతెరలను చీల్చుకుంటూ లారీలు, బస్సులు అప్పుడే తమ దినచర్య మొదలుపెట్టాయి. ఫుట్‌పాత్‌పై పడుకున్న జనం విముక్కుంటూ ముసుగుపెట్టిన గుడ్డల్ని ఇంకా పైకి లాక్కొని ఒత్తిగిలి పడుకుంటున్నారు.

ఫుట్‌పాత్‌కు పక్కగా ఒక పెద్ద పత్రికాఫీసు, ఎదురుగా చిన్నచిన్న కాఫీహోటళ్ళు, మధ్యలో తెల్లగా, పల్లగా వింతరంగులు విరజిమ్ముతూ తారురోడ్డు ఉన్నాయి.

కాఫీహోటల్‌లో సందడి ఎక్కువయింది. బల్ల తుడవమని కసురుతున్నాడు నిద్రమత్తు వదలని క్లీనర్ని సర్వర్.

రోడ్డుమీద రద్దీ బాగా పెరిగింది. సూర్యుడు తూర్పు కొండపైకి ఎగబాకి వీధుల్లోకి తొంగి చూసేందుకు ప్రయత్నిస్తున్నాడు.

కాఫీహోటల్ రేడియోలో ఆంగ్లంలో వార్తలు వస్తున్నాయి.

రంగన్న రోడ్డుపక్కగా చేతిక్రర సాయంతో నెమ్మదిగా నడిచి వస్తున్నాడు. క్రరకు కట్టిన గజ్జెలు ఘల్లుఘల్లుమంటున్నాయి.

కాఫీహోటల్ ప్రొప్రయిటర్ కప్పుకున్న దుప్పటీ తీసి గానుగపుల్ల నములుతూ నిలబడ్డాడు. గజ్జెల మోత విని ఒక్కసారి అటువైపు చూసి మళ్ళీ తన పనిలో నిమగ్నుడయిపోయాడు. అట్నా పదహారేళ్ళ నుంచి జరుగుతున్నది.

గజ్జెల మోత ఆగిపోయింది.

భుజంమీది పట్టా తీసి ఫుట్‌పాత్‌మీద పరిచి కూర్చున్నాడు రంగన్న. చేతిక్రర పక్కగా పెట్టి దానికున్న గజ్జెలు తీసి చేతికి తగిలించుకొన్నాడు. చేతిలో ఉన్న ఎనస్పతి డబ్బా ఒళ్ళో పెట్టుకొని కాళ్ళతో నొక్కిపట్టాడు.

ఎదురుగా హోటల్‌నుంచి ఏవో హిందీ పాటలు వస్తున్నాయి. వాటి కనుగుణంగా ఆ డబ్బామీద మోదుతున్నాడు రంగన్న. చేతికి ఉన్న గజ్జెలుకూడ శ్రుతి కలుపుతున్నాయి. అతను రోజూ చేసే పని అదే—భగవంతుడు రంగన్నకోసం ప్రత్యేకంగా సృష్టించిన పని.

విధి విధానం చాలా చిత్రమైనది. తగిలిన చోటనే తిరిగి దెబ్బ తగులుతుంది. ఒకదెబ్బ బాధ మరిచిపోకుండానే మరొక దెబ్బ తగులుతుంది. మనిషి కొంతకాలం కొన్ని దెబ్బలకు ఓర్చుకొని జీవితం నెట్టుకురాగలుగుతాడు. జీవితానికి పట్టుగొమ్మగా ఉన్న ఆశకూడా భగ్నమైతే?

---

ఎవరో పుణ్యాత్ముడు పైసా విసిరేశాడు. కాని, ఆవేం అతనికి పట్టలేదు. అతని చేతు లట్నా మోగుతూనే ఉన్నాయి. ధబ్ ధబ్ మన్న శబ్దము, దాని కనువుగా ఘల్లుఘల్లుమంటూ గజ్జెల శబ్దము దారిన పోయే జనాన్ని ఆకర్షిస్తున్నాయి. ధర్మాత్ములు పైసా, రెండు పైసలూ విసిరేస్తున్నారు.

ఎండలో చురుకుదనం పెరిగింది. రంగన్న విశ్రాంతిగా కొన్ని క్షణాలు వాయిద్యాన్ని ఆపి ఎదురుగా ఉన్న పట్టాను తడిమిచూశాడు. చేతికి కొన్నిపైసలు తగిలాయి. రంగన్న ముఖంలో అలసటతో కూడిన సంతృప్తి ఏదో ఒక క్షణం ద్యోతకమైంది.

కాఫీహోటల్‌లో ఇంకా తెలుగు పాటలు రావటం లేదు. అంటే రంగన్న దృష్టిలో టీ తాగే సమయం కాలేదన్న మాట.

రంగన్న మనసు ఒకసారి ఇంటివైపు మరలింది. ఉదయంనుంచి పట్టీ వేధిస్తున్న ప్రశ్న తిరిగి ప్రత్యక్షమయింది.

'లచ్చి ఏమయింది? సందెకాడే తన్ను లేపి మొగం కడుక్కుందుకు నీళ్ళిచ్చి, "గంజి బాబా" అంటూ మంచంకాడికి గంజి తెచ్చి ఇచ్చేది. ఈ ఏల...పొద్దటి నుండి అగుపడనే లేదు. ఏడకి పోయుంటుంది? ఏడకన్నా ఎల్లేట్టయితే సెప్పెల్లచ్చుగా ... లేకపోతే రంగిలాగే సీస్తుందా?... ఏమో, దాని కిది బిడ్డేకదా మరి ...' ఆలోచించకుండా ఉండేటందుకు ప్రయత్నించాడు రంగన్న.

మళ్ళీ ఏదో సందేహం మెదిలింది మనసులో. హృదయం తలడిల్లిపోయింది బాధతో. ఆ బాధ వలో ఏమో చిన్నగా మూలిగాడు రంగన్న.

నాలుగు కణాలు గడిచాయి. ఓసారి ముఖంమీది చెమట పైగుడ్డతో తుడుచుకొని, మళ్ళీ తన వాయిద్యం మొదలుపెట్టబోయాడు. కాని చేతులు, మనసు స్వాధీనం తప్పాయి. ఎంత వద్దనుకన్నా అదే ఆలోచన. దాంతో శరీరం బాధతో మెలికలు తిరిగిపోతున్నది.

'నరిసిగాడు ... నరిసిగాడు అట్నా ఎందుకు సెబుతాడు? ఆడికి తన్నా, తన లచ్చి అన్నా ఈర్ష్యగానేం లేదే! అయినా తనదేం బతుకు, ఎవుడనా తనని చూసి ఈర్ష్యపడేందుకు? నరిసిగాడూ, జయమ్మా తనకు తోడే లేకుంటే తన సీకటిబతుకు గడిసేదే కాదు. అలాటివాడినా తను అనుమానించటం? ఉహూ! ఆళ్ళే లేకుంటే తన లచ్చి ఏమయిపోయేదో!' లచ్చిని గురించి ఆలోచించేసరికి రంగన్న మెదడు మొద్దుబారింది.

"రంగన్నా ... నే నిట్నా సెబుతుండాదమేనుకో వద్దు. పిల్ల మంచిగోరె సెబుతుండా. లచ్చి అడెనడితోనో గలిసి మాటినీ కెళ్ళిందిట" అన్న నరిసిగాడి మాటలు చెవులో గింగురుమంటున్నాయి. ఆ రోజు ఇంటికి వెళ్ళి ఏమేమో చేదా మనుకున్నాడు రంగన్న. కాని, ఇంటికి వెళ్ళి లచ్చి మాటలు వినేసరికి అన్నీ మరిచిపోయాడు.

'బగమంతుడు ఎంతో మంచోడు. అందుకే తన్నప్పుడు ఇరుకున పెట్టినా మళ్ళేదో దోవ సూపించి రచ్చిస్తుండాడు. లేకుంటే ఈ గుడ్డిబతుకు ఏనాడో ముగిసిపోయుండేది. వారం కిందట నరిసిగాడు సెప్పేదాకా తనకి తెలీ విషయం. అప్పుడనుకొన్నాడు తను—లచ్చిక్కూడ తల్లిపోలిక లొస్తుందాయని. అంతే దాని తల్లి సంగతి సెప్పేసి నీతి సెప్పదామనుకున్నాడు. కాని, ఏం చెయ్యలేకపోయాడు తను ఆరోజు.'

రంగిని తలుచుకొనేసరికి అపరాధిలా తల వంచుకొని, పుట్టెడు కన్నీళ్ళతో మసకమసకగా ఎదట ప్రత్యక్షమయింది దాని రూపం.

'రంగి సనిపోయేప్పు డెలాగుందో తనకి తెలీదు. అప్పటికే బగమంతుడు తన కిచ్చిన సూపు తీసేసుకున్నాడు. అయినా రంగి మాట లింకా సెవులో రొద చేస్తూనే ఉన్నాయి. తనూ ఇంతవరకు దాని అఖరి కోర్కె తీర్చకుంటూనేవచ్చాడు. మరిసిపోదామనా ఈళ్ళే కుండా మనసులో మిగిలిపోనాయి దాని మాటలు...'

"మావా! బగమంతుని సాచిగా నిజం సెబుతుండా. ఇది నీ పిలే. నా మాట నమ్ము. ఏదో మాయలోపడి ఆడితో ఎల్లిపోయాను ..." ఆయాసంగా ఒక క్షణం ఆగింది రంగి.

రంగన్న మౌనంగా రంగి పక్కనే నిలబడ్డాడు.

మళ్ళీ రంగే మొదలుపెట్టింది: "మావా! నన్ను నమ్మవా? నిజం, మావా! నే నాడిలో ఇచ్చలిడిగా తిరిగింది నిజం. కాని, ఇదిమాత్రం నీ పిలే. నా మనసు సెపుతూంది, మావా! నన్ను నమ్ము." ఉద్వేగంతో ఆయాసపడి దగు తెచ్చుకుంది రంగి.

ఇక ఊరుకోలేకపోయాడు రంగన్న. ముందుకు వంగి రంగిని తడుముతూ, "ఊరుకోయే, రంగీ. అయ్యన్నీ ఇప్పుడెందుకు? నేనే మరిసిపోయాను. నువ్వూ మరిసిపో! నా బతుకులో అదో సీకటి రాత్రను కొంటా. నీకేం పర్వాలేదు. డాటరుగారు నీకంతా నయమయిపోతుందని సెప్పారు. రెండు రోజుల్లో నిన్నీడనించి గుడిసెకి తీసికెళతాగా!..."

రంగిని ఓదార్చాలని ప్రయత్నం చేస్తున్నాడు రంగన్న. రంగి గొంతు దుఃఖంతో పూడిపోయింది. "మావా, నాకు నిజంగా బతకాలని ఆశ లేదు. నే సేసిన పని గుర్తుకొచ్చినప్పుడల్లా నా మనసు నిలువునా కాలిపోతాది. ఏదో మాయ నన్నా సమయంలో అట్నా సేసింది. ఆడితో ఎల్లిపోయాను. తప్పు జరిగిపోయింది. దానికి నేనేం సేయలేనిప్పుడు. కాని, సత్తెంగా ఇదిమాత్రం నీ బిడ్డ. నన్ను నమ్ము. నామీద కోపం దానిమీద సూపకు. దానికి నా సంగతే తెల్సికు. దాని కన్నాయం సేయకు. ఇదే నా నీవరి కోరిక. నా

## యెల్లేపెద్ది వెంకట్రామశర్మ

## ఫోటోగ్రాఫర్లకు విజ్ఞప్తి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం పరిశీలనకు ఫోటోలు పంపేవారు ఈ దిగువ సూచించిన అంశాలు గమనించాలని కోరుతున్నాము:

1. ఫోటో ప్రింట్లు మాత్రమే పంపాలి. నెగెటివులు పంపరాదు.

2. గ్లాసీ పేపరు ప్రింట్లు పంపడం మేలు.

3. సైజు: కనీసం 2½ అం.×3½ అం. 10 అం.×12 అం. కు మించరాదు.

4. ఫోటోల ఎడిటర్ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2' కు పంపవలసి ఉన్నది.

5. ప్రచురణార్థం కాని ఫోటోలు తిరిగి పంపడానికి తగుమాత్రం తపాల బిళ్లలు ఉన్న చిరునామా కలిగిన కవరు జతపరచవలసి ఉన్నది.

6. ఈ విషయమై పత్రిక ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యం కాదు

ఫోటోగ్రాఫర్ల సహకారం సదా అర్థిస్తున్నాము.


'ముచ్చట
'అయిన
జుట్టు
'రహస్యం...

అందంగా, వొత్తుగా, పొడుగుగా కురులను పెంచుకొనడంలోగల రహస్యం క్రమం తప్పకుండా కేశపోషణ చేసుకొనడంలోనే గాకుండా, తగిన తలనూనెను ఎన్నుకొనడంలోనే వుంది.

క్రమం తప్పకుండా వాడి అది జుత్తును రాలకుండా చేసి వొత్తుగా పెంచగలదని తెలుసుకున్నవారే కలకత్తా కెమికల్‌వారి కాస్టోరోలను ఎంచుకుంటారు.

'కాస్టోరోల్'

మంచి సువాసనలీనే అముదపు నూనె

'ది కలకత్తా కెమికల్ కం. లి.,
కలకత్తా – 29.
దక్షిణ ఇండియా ఆఫీసు: '5/149, బ్రాడ్వే, మద్రాసు-1.'

CAS 1/52 63 TE


సంగతేం దానికి తెల్సీకు. నేనిక బతకను. అందుకనే పీ కిందంతా పెబుతుండా. బగమంతుడు నన్ను పిచ్చింపటానికి పిలుగ్తున్నాడు ..." ఆ తరవాత రంగి గొంతు వినిపించలేదు.

ఆదుర్దాగా "రంగీ ... రంగీ ..." అని పిలిచాడు రంగన్న. ఏం సమాధానం రాలేదు రంగినుంచి. రంగన్న హృదయం ఆదుర్దాతో కొట్టుకుంది. గుడ్డిగా రంగిని తడిమి చూశాడు. కాని, రంగి మరి పలకలేదు. రంగన్న ముఖంమీద చిరుచెమట పట్టింది.

"అతిగా మాటాడించినట్లున్నావు! నీరసంగా ఉన్న నాళ్లని పలకరించరాదని తెలీదూ! స్పృహ తప్పింది దంతేలే! పో! సాయంత్రం రా! సరిగా ఉంటుంది" అని రంగన్నను బయటికి నెట్టేశారెవరో.

రంగిని వదలలేక, ఏవో అనుమానాలతో బాధగా బయటికి వచ్చాడు రంగన్న. అన లాంటి ఇంటికి వెళ్లనేలేదు. గేటుదగ్గిరే పిచ్చిగా సాయంత్రందాకా గడిపాడు. సాయంత్రం ఆరింటికి ఎంతో ఆత్రంగా వెళ్లాడు రంగన్న.

"తల్లి చచ్చిపోయింది. అయిను రూములో ఉంది. పోయి తెచ్చుకో. పిల్ల ఇదిగో" అంటూ బొమ్మను విసిరినట్లు విసిరేసింది ఒక చిన్న పిల్లను రంగన్న చేతుల్లోకి ఎవరో! కెవ్వుమంది పిల్ల. నీరసంగా తూలాడు రంగన్న. రంగి అంత చెప్పినా ఆ పిల్లను తన పిల్లగా అంగీకరించటానికి రంగన్న మనసు సుముఖత ప్రదర్శించలేకపోయింది. అదేమాట నరసీములతోను, జయమ్మతోను అంటే కోప్పడి 'అచ్చి' అని పేరుపెట్టి ఇంతవరకు పెంచారు.

కాలం గడుస్తున్నది. రంగన్నా, రంగన్న డబ్బా మాత్రం మారలేదు. ఆ స్థలంకూడా ఏం మారలేదు. భగవంతుడు తను చేసిన పనికి తరవాత విచారించినట్లున్నాడు. రంగన్నను చూసి జాలిపడ్డాడు. అందుకనే అతని జీవితం సాఫీగా గడిచిపోతున్నది.

ఆలాగే పదహారేళ్లనుంచి జరుగుతూంది. మొదట్లో అలా కూర్చోటానికి ఎంతో బాధపేసేది. కాని, కాలచక్ర గమనంలో అన్నీ సర్దుకుపోయినాయి.

"ఎవడో గుడ్డివాడు, పాపం! నాలుగేళ్లనుంచి ఇక్కడనే చూస్తున్నా వీడిని" అని రంగన్న చేలిలో ఏదో కాగితం ఉంచి వెళ్లిపోయాడు ఓ పుణ్యాత్ముడు, అలా కూర్చోటం మొదలుపెట్టిన నాలుగేళ్లకు. దానిని భద్రంగా దాచి తీసుకుపోయి నరసీములకు చూపిస్తే గాని అది రెండురూపాయల నోటని తెలియలేదు రంగన్నకు. ఇలాటి సంఘటన లెన్నో రంగన్న జీవితంతో గడిచిపోయాయి. కాలం గడుస్తున్నకొద్దీ తను భగవంతుని దగ్గరకు చేరుతున్నానుకదా అన్న సంతోషంతో బతుకుతున్నాడు రంగన్న.

ఏళ్లు స్థిరబడుతున్నాయి. వార్ధక్యం సమీపించబోతున్నది. రంగన్న ఆశల్లా తను ముసిలివాడు కాకుండానే చచ్చిపోవాలని. అప్పుడప్పుడు స్థలం మారినా మళ్లీ యథాప్రకారంగానే మరునాడు వచ్చి కూర్చొనేవాడు.

ఒకసారి ఎవరో ఇంకో అభాగ్యుడు వచ్చి కలిశాడు. ఇద్దరూ కొంచెం దూరంగా రద్దీగా ఉండేచోట కూర్చున్నారు. ఆ రెండో అతను కంఠంఎత్తి ఆర్భాటంగా పాడుతున్నాడు. అందుకనుగుణంగా రంగన్న తన

డబ్బాపీద వాయిస్తున్నాడు. రంగన్నలో ఏదో తెలియని శక్తి విజృంభించింది. ఆనందం పెల్లుబికింది. జనం చుట్టూ చేరారు. చేతికి ఉన్న గజ్జెలు మృదువుగా మల్లుమల్లుమంటున్నాయి. సందడి ఎక్కువయింది. 'పిలాయంది పేరుంటారు' అనుకున్నాడు రంగన్న మనసులో.

అతను పాడటం ఆపాడు. తనూ వాయిద్యం ఆపాడు. జనం పైసా, రెండు పైసలూ ఎవరికి తోచినంత వేశారు. అందరూ వెళ్లిపోయినట్టు చుట్టూ నిశ్శబ్దంగా ఉంది. దూరంగా కార్లు, రిక్షాల మోతలు వినిపిస్తున్నాయి.

ఆ రెండో అతనే డబ్బు అంతా లెక్కపెట్టి, "మొత్తం నది రూపాయి లొచ్చాయి. ఎంతిమ్మంటావ్?" అన్నాడు.

'నది రూపాయలు! తన జీవితంలో ఏనాడూ అంత డబ్బు చూడలేదు. అందులో సగం అన్నా ఇవ్వకపోతాడా?' అని, "నీకు తోచినంతివ్వు. అదంతా నీ పాటవల్ల వచ్చిందే" అన్నాడు రంగన్న.

"నూడయ్యా, నేనూ నీలాటి అనిటివాడినే. నాకూ ఒక కాలు, ఒక సేయి లేదు. నీకు కళ్ళు లేవు. అంతే తేడా! నిన్ను చూసిం తరవాత నాదే కొంచెం నయమని పిస్తుంది. ఇందులో ఆరు రూపాయలు నువ్వు తీసుకో. మిగిలింది నేను తీసుకుంటాను. ఇంకొంచెం పిల్లరుంది. అది కూడ నీకాడే నదిలెతతాను" అన్నాడు.

అతను ఆరు రూపాయలు ఇచ్చేసి వెళ్లిపోయాడు. మళ్ళీ పాతస్థలం. మిగిలింది! తనూ, తన డబ్బా!

ఆలోచనలతో సతమతమవుతున్న రంగన్న, "ఏయ్, రంగన్నా!" అన్న పిలుపుతో ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు ఉలిక్కిపడి.

"ఏంటి, ఇవాళ డబ్బు లేదేంటి, టీకి రాకుండా కూకుండావ్?" అన్నాడు కాకాహోటల్ క్లీనర్.

"లేదు... లేదు... వస్తుండా! ఏదో ఆలోసిస్తుంటే కాలం గడిసిపోయినట్టుంది. ఎంతయింది చెప్పిటి?"

"పన్నెండున్నర దాటింది" అని రంగన్నను వెంట పెట్టుకొని రోడ్డు దాటించి హోటల్‌లోకి తీసుకు వెళ్లాడు క్లీనర్.

రోజూ జరిగే ధైనందిన చర్యలలో ఇదొక ముఖ్య ఘట్టం. రంగన్న అక్కడ కూర్చోటం మొదలుపెట్టిన తరవాత ఒకరోజు టీ తాగే డబ్బులు కూడా లేక ఆకలితో స్పృహతప్పి పడిపోయాడు. అప్పుడా కాకాహోటల్ ప్రొప్రయిటర్ చూసి ముఖాన నీళ్లు కొట్టి, టీ ఇప్పించాడు. రంగన్న టీ తాగి నీరసంగా వెళ్లిపోతుంటే పిలిచి, "రంగన్నా! నీ దగ్గిర డబ్బులు ఉన్నా లేకపోయినా వచ్చి మధ్యాహ్నం టీ తాగి వెళుతూండు" అన్నాడు.

ఆరోజునుంచి పన్నెండున్నరకు రంగన్న టీకి వెళ్లకపోతే ఎవరో ఒకరు వచ్చి పిలిచి తీసుకొనివెళ్లే వారు. వారు పోసినవాడు నీరు పోయడా అంటే ఇదేనేమో మరి!

రంగన్న టీ తాగి ఆ కుర్చీలోనే నదినిమిషాలు కూర్చుని నిశ్శాంతిగా మనోనేత్రం మూసుకొన్నాడు. మనసు తేలికయింది. తరవాత లేచివెళ్లి యథా ప్రకారంగా తన స్థలంలో కూర్చున్నాడు. మళ్ళీ మామూలే.

మార్యకిరణాల తీక్షత తగ్గింది. ప్రెస్ ఆఫీసు గోడల నీడ పడి రంగన్న ప్రాణాలు కొంచెం కుదుట పడ్డాయి. సిలోన్ రేడియోలో తెలుగు పాటలు వస్తున్నాయి.

ఎవరో ఇచ్చిన పాతిక రూపాయతో లక్షలు, లక్షలు సంపాయించే మార్గం, మధ్యమధ్య సినిమా సంగీతం వేస్తూ వినిపిస్తున్నారు. "పేపర్ ... పేపర్ ..." అంటూ పేపరు కుర్రాడు రోడ్డుకు అడ్డంపడి గాభరాగా పరిగెత్తుతున్నాడు.

రంగన్న నెమ్మదిగా లేచాడు. పట్టా తడిమి చేతికి తగిలిన డబ్బులు తీసుకొని జేబులో వేసుకొని పట్టా దులిపి భుజంమీద వేసుకున్నాడు. డబ్బా తీసి పట్టుకొని మరోచేత్తో కర్ర తీసుకొన్నాడు. చేతికి ఉన్న గజ్జెలు ఆ కర్రకు తగిలించి రోడ్డుకు పక్కగా నడుస్తూ ఇంటిదోవ పట్టాడు. నెమ్మదిగా తడుముకొంటూ దారిలోని అడ్డాలన్నీ తప్పించుకొంటూ నడుస్తున్నాడు. చీకటి పడిందన్నట్లు మునిసిపాలిటీ లైట్లు వెలిగాయి. రంగన్న నెమ్మదిగా గుడిసె చేరాడు.

"ఏంటి రంగన్నా, ఈ ఏల అలీశం అయిందేం?" జయమ్మ పలకరించింది.

> తక్కువ ఉన్నవాడు పేద కాదు; అధికంగా కోరేవాడు పేద.
>
> —డానియల్

రోజూ గుడిసె చేరగానే జయమ్మ పలకరిస్తుంది.

"ఏం లేదు..." అంటూ తన గుడిసెవైపు నడిచాడు. గుడిసె తలుపు తట్టాడు. నెమ్మదిగా తెరుచుకున్నది తలుపు. తడుముకుంటూ పోయి మంచంమీద కూర్చున్నాడు. లోపల ఎవరూ ఉన్న జాడ కనిపించ లేదు. చేతికర్ర కింద పడేసి మంచంమీద కూర్చున్నాడు రంగన్న.

గుడిసె తలుపు చప్పుడయింది.

ఆత్రంగా "అచ్చీ!" అన్నాడు రంగన్న.

"కాదు, రంగన్నా. నేను జయమ్మను. గంజి తెచ్చాను" అంటూ ఒక గ్లాసు రంగన్న చేతి కందించింది జయమ్మ.

రంగన్న అది అందుకొంటూ, "నరసిగాడు రాలేదేంటి?" అన్నాడు.

"ఉహూం! అప్పుడే ఏడొస్తాడు" అంది జయమ్మ నీరసంగా.

"అచ్చి ఏదీ? ఇంతదాక అగుపడ్లేదు!" తన మనసులో ఉరకలుపెడుతున్న ప్రశ్న వెలిగక్కాడు రంగన్న.

"ఉందిలే. నువ్వది తాగి సేదతీర్చుకో. నుల్సొస్తా" అని బయటికి వెళ్లిపోయింది జయమ్మ.

రంగన్న గ్లాసు ఎత్తి గంజి నోట్లో పోసుకున్నాడు. రోజూ తాగే గంజే అయినా ఎందుకో కొద్దిగా చేదుగా ఉందనిపించింది. మనసు నిలకడగా లేదు; అచ్చికోసం తహతహలాడిపోతున్నది. రోజూ రాగానే చేతికర్రా, డబ్బా, గోనెసంచీ అందుకొని ఏవేవో కబుర్లు చెప్పేది 'నరి-ఈయేల ఇంతరకగుపడనే లేదు. ఏమయింది? లచ్చే మయింది? ఆలోచనలమీద ఆలోచనలు వస్తున్నాయి రంగన్న మనసులోకి. మనసు ఏదో కీడు శంకిస్తున్నది. జయమ్మ చెప్పిన సమాధానం రంగన్నను సంతృప్తి పరచలేకపోయింది.

ఎనిమిది అయినట్లు మార్కెటు సైరను బొంయ్ మని అరిచింది. రంగన్న చెవుల కది వెయ్యిమంది ఏకకంఠంతో విచారంగా ఏడుస్తున్నట్లనిపించింది. ఆ శబ్దం వినలేక బాధగా చెవులు మూసుకున్నాడు.

మనసంతా వికలంగా ఉంది. ఉదయంనుంచి తను ఆలోచిస్తున్నదంతా నిజమవుతున్న దనిపించింది రంగన్నకు. ఏమి ఆలోచించినా అచ్చే గుర్తుకు వస్తున్నది.

తడిక చప్పుడయింది మళ్ళీ.

"ఎవరది?" అన్నాడు ఆత్రంగా రంగన్న.

"నేను, నరసిముల్లి, రంగన్నా."

"ఏం, ఈయేలింత పొద్దుపోయింది?"

"ఏంటి లేదుగాని ..." ఆగిపోయాడు నరసిములు.

రంగన్నలో అంతర్గతమై ఉన్న ఆత్రత ఒక్కసారిగా విజృంభించింది. "ఏమిటది? ఆగిపోయావేం? సెప్పు. ఏం జరిగిందో సెప్పు" అన్నాడు ముందుకు వంగి చేతులతో తడుముతూ. శరీరం చిన్నగా వణుకుతున్నది.

"ఏం లేదు, రంగన్నా. నే సెప్పేది నువ్వొకింత శాంతంగినాలి. ఇట్టగయితే సెప్పనే సెప్పను."

"నరసిములూ, నేను గుడ్డోణ్ణి. జయట ఏం జరుగుతూందో ఎవరయినా సెపితే తప్పిస్తే నాకు తెల్సు. అలాటి దయిపోయింది నా జతుకు. నీకన్న ఎవరున్నారు నాకు. నన్నేడిపించక అసలేం జరిగిందో సెప్పు, నరసిములూ." రంగన్న గొంతు దుఃఖంతో బొంగురుపోయింది.

"అచ్చి..."

"ఆఁ ... అచ్చేమయింది? లేచిపోయిందా? ఆ బిడ్డ లేచిపోయిందా!" మధ్యలో నరసిములు మాటలకు అడ్డువస్తూ ముందుకు వంగి తేవలోయి నీరసంగా వెనక్కు వాలిపోయాడు.రంగన్న.

నరసిములు అదుర్దాగా రంగన్నను చూస్తూ, "లేదు, రంగన్నా, నే నట్టా అంటంలేదు. అదలాటి పనులు సెయ్యదు. కాని, నిన్న రాత్రికాదనించి అదీ, ఎంకడూ ఏడా అగుపడనేలేదు. ఏడకెల్లాలో తెల్సు. ఇంతదాక రాలేదు. మద్దేసం వచ్చినప్పుడు సెబితే ఎళ్లి బేరాలెయ్యకుండా ఆల్లకోసం ఊరంతా ఎతికా!"

"కనిపించలేదా?" అన్నాడు రంగన్న నీరసంగా.

"లేదు. కనబడలేదు. నీకు ఎట్టా సెప్పాలో తెలీకిది కంగారడిపోతుందని వచ్చాను. అది నీ బిడ్డే అయినా అదంటే నాకు ప్రాణమేకదా? మల్లిపు దెళతా. వచ్చేస్తారులే. నువు మనసు చెడగొట్టుకోవద్దు. దాని కేదయినా అయితే నాకుమాత్రం పేనం నిలస్తదా?" నరసిములి కంఠం బాధతో మూగపోయింది.

కొద్దికణాలు నిశ్శబ్దం మెదిలింది. నరసిములు తలుపు తీసుకొని జయటికి వెళ్లిపోయాడు.

రంగన్న మనసు స్వాధీనంతప్పి ఏవో ఆలోచనలతో ఊహాలోకాల్లోకి వెళ్లిపోయింది. ఏదేదో జ్ఞాపకాలు వస్తూంది. ఆ ఊహా కూపం దిగ్దుకొనేలోపల

# ఆంధ్ర ప్రభ

సచిత్ర వారపత్రిక

1967, జనవరి 2 నుండి

## కొత్త ప్రకటన రేట్లు

కాజువల్: కాలం సెం. మీ. 1 కి 7—50
కంట్రాక్టు: కాలం సెం.మీ. 1కి రు.6—80
(250 సెం. మీ. లు, ఆపైన)
(ప్రకటనకు కనీస స్థలం సెం. కాలం—5 సెం. మీ. లు)

## అట్ట పేజీలు

### 4 వ పేజీ-రెండు రంగులు

కాజువల్: ప్రకటన 1 కి రు. 1100/—
కంట్రాక్టు: ప్రకటన 1 కి రు. 950/—
(కనీసం 6 ప్రకటనలు)

### 2 వ పేజీ, 3 వ పేజీ—ఒక రంగు

కాజువల్: ప్రకటన 1 కి రు. 700/—
కంట్రాక్టు: ప్రకటన 1 కి రు. 600/—
(కనీసం 6 ప్రకటనలు)

## కొలతలు:

కాలం వెడల్పు 5 సెం. మీ.
కాలం నిడివి 23 సెం. మీ.
పేజీకి 3 కాలంలు

అలాగే వివరములకు తగువారికి వ్రాయండి:

అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్ర ప్రభ
సచిత్ర వారపత్రిక
తేనాంపేట్ ఎక్స్‌టెన్షన్, మద్రాసు-2


మరొకటి వచ్చి మొదటిదాన్ని చెరిపివేస్తున్నది.

'తన బతుకు కింతకాలం నీకటిగా అయినా మిగిలిం దంటే లచ్చే కారణం. లచ్చి తన బిడ్డ అనుకొనే తనింత వరకు సెంచాడు. దాని కేమాత్రం అన్యాయం సేయ లేదు. అది ఎట్లంటే అట్లా బతకనిచ్చాడు. దాన్నో ఇంటిదానిగా సేసి తన బిడ్డ అది అనుకొని నచ్చి పోటమే తన కోరిక. కాని, అది తీరేట్టులేదు. తన లచ్చి ... ఉసూరు లచ్చి లేచిపోయింది. ఎవడితో?...ఆ లౌకీ గాడికొడుకు ఎంకడు. అడిబాలు పెద్ద రౌడీ, తార్పుంప గాడు. ఆడి కొడుకుతో...' ఆలోచనలు సాగుతూనే ఉన్నాయి రంగన్న బుర్రలో.

ఓసారి మళ్లీ గతజీవితం మనసులో మెదిలింది. రంగి గుర్తుకు వచ్చింది. రంగిమీద విపరీతమైన కోపం వచ్చింది. నచ్చికూడా తన బతుకును ఇరుకున పెట్టింది. ఏదో లీలగా కళ్లముందు మెదిలింది.

ఆరోజా ఇంతే. ఇదే మంచం. ఇదే వాతావరణం. భయంకరమైన నిశ్శబ్దం. దూరంగా ఎక్కడో గాలికి రాయుకుంటూ చెట్లు రొదచేస్తున్నాయి. ఎంత వద్దనుకున్నా ప్రతి విషయం గతంతో పోలిక లేర్పరుచు కొంటున్నది.

"నన్ను సెమించు, రంగన్నా! నే సేసిన పాపానికి నువ్వే సిచ్చ ఇదించినా అనుబవిస్తా. నన్నిట్టా సంసేసినా నాకు సంతోషమే. నీ ఇంట్లో కాస్తింత సోటివ్వు సాలు. నాకీ జన్మ కదీ సాలు." కాళ్లు పట్టుకొని ఏడుస్తున్నది రంగి.

ఆ గుడిసెలో ఒక మూలనున్న గుడ్డిదీపం మసక వెలుతురు మాత్రమే ప్రసాదించగలుగుతున్నది. గుడిసె మధ్య నులకమంచం. దానిమీద రంగన్న, అతని కాళ్ల మీద పడి బోరున ఏడుస్తున్న రంగి మసకమసకగా కనిపిస్తున్నారు.

"రంగీ!..." రంగన్న కంఠం బాధతో నీరసంగా పలికింది.

రంగి ఆశగా తల పైకెత్తింది. ఆ మసక వెలుతురులో రంగన్న ముఖంలోని భావాలు రంగికి అర్థం కాలేదు.

"నిన్ను సెమించేందుకు నే నెవడిని, రంగీ! తప్పులు సేసుంటే ఆ బగమంతుడే సిచ్చిస్తాడు మనల్ని..."

"రంగన్నా..." బావురుమంది రంగి. ఆమె కళ్లవెంబడి ధారాప్రవాహంగా కారిన కన్నీళ్లు రంగన్న కాళ్లను కడిగాయి.

"ఏడుస్తున్నావా, రంగీ! ఒకసారి సరిగ్గా నన్ను సూడు" అంటూ ముందుకు వంగి, "సూడు, రంగీ, బాగా సూడు, ఎంతసహ్యంగుండానో. ను వ్వేడుండావో గూడా తెలుసుకోలేని స్థితిలో ఉండా. నే నిప్పుడేం సూడలేను. గుడ్డోడిని...నేను గుడ్డోడిని, రంగీ. నిన్ను గాని, ప్రపంచంగాని ఏమీ సూడలేను, రంగీ. నే నింకేం సూడలేను." రంగన్న కంఠం రుద్ధమయిపోయింది. కళ్లవెంబడి చెమర్చిన నీటిని పైగుడ్డతో తుడుచు కున్నాడు.

*రంగి వేలు ఆతంగా రంగన్న ముఖాన్ని* తడిమాయి.

"నిజం, రంగీ! నీ కబద్ధం సెపటంలేదు. నేను గుడ్డోడిని. నా బతుకు ఈదిన పడింది. నేనో ముష్టి వాడిని. నీకివేం తెలీవనుకొంటా, రంగీ నువ్వెల్లి పోయింతరవాత నా బతుకులో ఎన్నో మార్పులొచ్చాయి."

ఊపిరి గట్టిగా పీల్చాడు రంగన్న కొంచెం విశ్రాంతిగా.

"రంగన్నా! నే సేసింది సెమించరాని తప్పే. నన్నెట్టాయినా సిచ్చించు. నువ్వా ఆ దోవన పోతానని ఆలోసిస్తుండావా! నువ్వేం సేసినా నాకు సంతోషమే. అందుకే నిన్నే సెమించమని అడుగుదామని తిరిగినచ్చా. ఈసారికి నన్ను సెమించు. మరెప్పు డలాటి తప్పుడు పనులు సేయను..."

"రంగీ! ఏవో సుఖాల్నాసించి నువ్వానాడు ఎల్లిపోయావు. అందుకు నీమీద నాకేం కోపంలేదు. నిన్ను నేను సుఖ పెట్టలేకపోయానే అనిమాత్రం బాధపడ్డాను. నువ్వా డయినా సుఖంగుంటే సాలనుకొన్నా. అందుకే నీకోసం ఏం ప్రయత్నించలేదు. ఈరోజా నువ్వొచ్చి మళ్లీ నా నీడ అడుగుతున్నావు. నేనే మరొకరి నీడన బతుకు తున్నా. నీకేం నీ డివ్వగలను? సెప్పు. కళ్లు పోయాయి. ఉద్యోగం పోయింది. సివరికి ముష్టివాడిగా నా బతుకు మిగిలిపోయింది. ని న్నింతముందు సుఖపెట్టనసాటన్నా సుఖపెట్టలే నిప్పుడు. ని న్నేవిధంగా సంతృప్తిపరచ గలను? ఈ ముష్టిబతుకు నీ కేవిధంగాను సహాయం గాని, సంతోషంగాని ఇవ్వలేదు. బతుకంతా నీకటయి మిగిలిందిక నాకు..." ఊపిరి పీల్చుకోటానికి ఆగాడు రంగన్న.

రంగి ముఖం పేలగా తయారయింది. చేసిన తప్పులకు పశ్చాత్తాపంతో ముఖం కుంచించుకుపోయింది. తల పైకెత్తి రంగన్నవైపు చూడలేకుండా ఉంది.

రంగన్న బాధతో తల పట్టుకొని మోచేతిని మంచం పట్టె కానించి విశ్రాంతిగా కూర్చున్నాడు.

"రంగన్నా, నన్ను సెమించి ఇంత నీడివ్వలేనా? సేసేసిన ఈ పాపానికి బగమంతుడు నిన్ను సిచ్చించాడు. అలా జరగ టానికి వీల్లేదు. నా కింత నీడివ్వు సాలు. నువ్విప్పు డెలాగున్నా నా కక్కరలేదు. నీకీ ముష్టిబతుకు వద్దు. ఈ పాపానికి ఫలితం నేనుకూడా అనుబవిస్తాను. ఏడన్నా నాలుగిళ్లలో పని కుదుర్చుకొని నిన్ను సోసిస్తా. నీ పాదాలకాడ నాకింత సోటివ్వు."

ఆరోజునుంచి రంగి తనదగ్గిరే ఉంది. భగవం తుడు తను సృష్టించిన జీవుల్ని వారి ఇష్టప్రకారం బతకనివ్వడు.

'రంగి వచ్చిన తరవాత తన్ను ముష్టికి వెళ్లనీయ లేదు. దాంతో ఆ పని మానెయ్యాలిసి వచ్చింది. ఏదో పని సేసేది. దొరికిందాంతో ఇద్దరూ గుట్టుచప్పుడు కాకుండా ఎల్లబుచ్చుతున్నారు. ఇంతా జరిగి నాలుగు నెలలుకూడా అవలేదు. లచ్చిని తన చేతుల్లో పెంచి తన దోవ తను చూసుకుంది. మళ్లీ తన బలుకు పసి బిడ్డతోసహా ఈదిన పడింది. జదునమ్మా, నరిసిములూ చూసి తన్నాదరించకపోతే తన గుడ్డిబతుకు లచ్చిని ఏనాడో అంతంచేసి ఉండేది. కాని ఇదిఇలాసం వేరు గుంది. అందుకే తన జీవితం మలుపు తిప్పాడు. ఏం లాబం? మళ్లీ తన బతుకెట్టా మారపోతూందో?...'

*ఆలోచనలతో తల దిమ్మెక్కిపోతూంది. ఒకసారి* కళ్లు మూసుకున్నాడు. భగవంతుడే శాశ్వతంగా మూసిన కళ్లను మూసుకుని ఏం ప్రశాంతత పొందిం చగలడు? మనోనేత్రాన్ని ముయ్యాలి. కానీ అది వృథా ప్రయత్నమే అవుతూంది.

'అచ్చి నా బిడ్డ. అది లేచిపోదు ... తిరిగివస్తుంది.' మనసు సర్దిచెప్తూంది. కానీ మరుక్షణంలో ల మంచే, 'అచ్చి లేచిపోయింది. రంగిపోలికే దాని కొచ్చింది' అని గేలి చేస్తూంది. నరసిములు వస్తాడేమోనని ఎదురుచూస్తూ కూర్చున్నాడు రంగన్న. చీమ చిటుకుమంటే నరసిములో, అచ్చో అని, "ఎవరు?" అని ఆత్రంగా లేస్తున్నాడు. సమాధానం లేకపోయే సరికి ఆత్రత అంతా నీరసంగా మారిపోతూంది. మనసు వెర్రిమొర్రిగా ఆలోచిస్తూంది. కట్టు తప్పిన ప్రవాహంలా ఉంది దాని నడక.

రాత్రంతా గడిచింది. నరసిములూ రాలేదు, అచ్చి రాలేదు. ఎవరో "అచ్చి లేచిపోయింది. తల్లిలాగే సెసింది. అది పీ బిడ్డ కాదు" అని చెవులో అరుస్తున్నారు.

రంగన్న ఇక మంచంలో కూర్చోలేకపోయాడు. బయట చలిగా ఉంది. శరీరం వణుకుతూంది. అలాగే గుడిసె బయటికి వచ్చి తలుపు దగ్గరగా వేశాడు. ఎక్కడికో తెలియదు, నడక సాగించాడు. చేతిలో కర్ర కూడా లేదు. గోనెపట్టా లేదు. డబ్బా లేదు. గమ్యంలేని నడక. సాగిపోతున్నాడు. మనసు అవధులు దాటింది. పిచ్చిగా చేతులు తడుముకుంటూ నడుస్తున్నాడు.

చలి నరాలను కొరుక్కుతింటూంది. కాలికి ఏదో రాయి ఎదురుదెబ్బ తగిలింది. "అబ్బా!" అన్నాడు రంగన్న బాధగా. చలిలో బయటికి వచ్చిన రక్తం గడ్డకట్టుకుపోయింది. నరాలు లీపులు పెడుతున్నాయి.

'అక్కి నా బిడ్డ ... నా బిడ్డే. అది లేచిపోదు. అలా జరగటానికి ఈల్లేదు.' ఆలోచనలతోపాటు నడకవేగం హెచ్చింది. ఎక్కడికో వెళుతున్నాడు. ఒక దారి లేదు. అందిన దోవవెంబడి నడుస్తున్నాడు.

దూరంనుంచి ఎవరో తన్ను చూసి చెకిలిగా నవ్వుకుంటున్నారనిపించింది రంగన్నకు.

దోవలో నిద్రపోతున్న కుక్క తోకమీద పడింది కాలు. అది ఒక్కసారిగా ఎగిరి చేతులమీద పీకింది కోపంగా అరుస్తూ. చేతులు పైకి లేవలేకపోయాయి. కళ్ళ బైర్లుకమ్ముతున్నాయి ... కాదు మనసుకే బైర్లు కమ్ముతున్నాయి.

ఎక్కడో లారీ హారన్ వినిపించింది. తల తిరిగిపోతూంది. ప్రపంచమంతా పగపట్టినట్లు భయంకరంగా మారి చుట్టూ తిరుగుతూంది.

"రంగన్నా ..." దూరంగా నరసిములు పెట్టినపేక కార్యమధ్య రంగన్నకు వినిపించలేదు.

రంగన్న కాళ్ళు వణికాయి.

అన్ని కార్లు ఆగిపోయాయి. లారీ స్పీడుగా వెళ్ళిపోయింది. ఒక క్షణం అందరూ లారీ వెళ్ళినవైపు చూసి మరుక్షణం రక్తసిక్తంగా పడిఉన్న రంగన్నను చూశారు.

రక్తంముద్ద. రంగన్నకు ఇప్పుడు కుక్కకాటు బాధ లేదు. కాలికి తగిలిన ఎదురుదెబ్బ బాధ లేదు.

సూర్యభగవానుడు తన లేతకిరణాలతో రంగన్న రక్తాన్ని కరిగించాలని చేస్తున్న ప్రయత్నం వృథా అయింది.

మలుపు తిరిగిన రంగన్న కథ సమాప్తించింది. రంగన్న మరణించాడు. నరసిములు పైగుడ్డ తీసి కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు.

"అరె! ఆ డబ్బా వాయించేవాడిలాగా ఉన్నాడే!" ఎవరో పుణ్యాత్ముడు గుర్తుపట్టాడు.

కాకాహోటల్ ప్రొప్రయిటర్ ఇంకా గాలిగ పుల్ల నములుతూనే ఉన్నాడు. కాని గజ్జెలమోత వినిపించలేదు.

"ఆక్సిడెంటులో రంగను పచ్చిపోయాడు, సార్!" టీ అందించే కుర్రాడు పరిగెత్తుకుంటూ వచ్చి ఆయాసపడుతూ చెప్పాడు.

"పాపం! ..." అని ఒకక్షణం స్తంభించిపోయాడు ప్రొప్రయిటర్.

కాలచక్రానికి పాపపుణ్యాలతో పనిలేదు. అందుకనే సూర్యభగవానుని నిర్దాక్షిణ్యంగా తన పని చేసుకొమ్మని తగిలించింది కాలచక్రం. బాధగా ముబ్బులమధ్య తప్పుకున్నాడు సూర్యభగవానుడు. ★

# లేత వెలుగు

## సి. నారాయణరెడ్డి

లేత వెలుగు మొగ్గలు విసింది.
పాత సూర్యుని ప్రాసాదం ముంగిట్లో
పూత వెలుగు ముగ్గులు వేసింది.

కొడిగట్టిన నక్షత్రాల నీడల్లో
జడుసూ నడిచిన లోకానికి;
శాద్వలంలా పరచుకున్న కాంతి
స్వాగతసరాళ రెత్తింది.

వర్షంలా కురిసిన హిమతనువులో
వణకు నిట్టిన కాలవిహంగానికి;
చైతన్యంలా ఉబికి వచ్చిన సంక్రాంతి
సరికొత్త రెక్క లందించింది.

చింతాజడపైన అంతరంగవాటికలో
చేమంతులకు సమంతం జరిగింది.
పంక ముద్రితమైన జీవిత సరస్సులో
పద్మజాగరపుని పరిణయం జరిగింది.

గతం స్వగతంలా సుళ్ళు తిరిగింది.
వర్తమానం ప్రకాశంగా వెళ్ళి వెరిసింది.
కనుచూపుమేర నిల్చిన భవితవ్యం
గర్భగుడిలో జెగంటలా మ్రోగింది.

మనిషికింక పరిమేర లేదు.
మంచు పంక చెరసాల లేదు.
కనకాద్రిశృంగంలా వెలిగే రవ్వు
కచ్చంలా ముడుచుకోదు.